ANDHRA BHOOMI Regd. No. H/SD-6,
SECUNDERABAD, ANDHRA PRADESH.

Grams "BHOOMI"
Phone: Editorial—72127
Offices Three Lines—72126

ఉదయం •

Largest Circulated Telugu Daily Published from the Capital

సుగుణ మోటార్సు అండ్ పంపులు
ఒకసంవత్సరంగ్యారంటీ • ఫోన్. 74808
నకిలీలు చూసి మోసపోకండి
సన్ యింజనీరింగు కంపెనీ
రాష్ట్రపతిరోడ్డు సికింద్రాబాదు-3

ఆంధ్రభూమి

ఎడిటర్ : శ్రీ రా శా త్రి

113484

అన్ సీజన్ అమ్మకం :
పట్టు — మార్కులు — రంగులపై
కన్నా నుండి 15% వరకు తగ్గింపు!
విక్రేతలు :
Bobby టెక్స్‌టైల్స్
కామత్ హోటల్ ఎదుట, కోఠి, హైదరాబాదు (A.P.)

సంపుటి : 15 సంచిక 284 • సికిందరాబాద్ 16—7—1975 బుధవారం • 6 పేజీలు : 25 పైసలు

నాలుగు ప్రాజెక్టులక్రింద విస్తృత సేద్యపద్ధతుల అనుసరణ

ప్రపంచబ్యాంకుఇచ్చే 63కోట్ల రుణంపై రాష్ట్ర ప్రభుత్వం తొలిచర్చలు పూర్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 15

రాష్ట్రంలోని జూరాల, పోచారం, ఇరిగేషన్ ప్రాజెక్టులు, నాగార్జునసాగర్ ఆధునికీకరణ, ఎడమకాలువ పోచంపాడు ప్రాజెక్టు తుంగభద్రప్రాజెక్టు కింద సాగయ్యే భూమిలో విస్తృత వ్యవసాయ పద్ధతులను అమలు పరచడానికై 63కోట్ల రూపాయల రుణాన్ని ఇవ్వవలసిందిగా ప్రపంచబ్యాంకు ప్రతినిధి బృందం రాష్ట్ర ప్రభుత్వంతో జరిపిన చర్చలు పూర్తిచేసింది.

ఈ ప్రతినిధివర్గం సభ్యులు కాంపెబెల్, బెనర్ (వ్యవసాయ విస్తరణ నిపుణుడు) బేకర్, పాలిసన్, పాండర్‌లతో ముఖ్యమంత్రి వెంగళరావు చర్చలు జరిపారు.

ఈ ప్రాజెక్టులక్రింద సాగవుతూండే అన్ని పంటలను మొదటగా తెలుసుకొనే నిమిత్తం ఈ చర్చలు జరిగాయి. ఆగస్టు నాలుగవ తేదీన ముఖ్యమంత్రితో తుదిచర్చలు జరుగుతాయి.

ప్రపంచబ్యాంకు మూడు సంవత్సరాల కాలంలో ఈ 63కోట్ల రుణాన్ని ఇస్తుంది. ఈ రుణం ఇవ్వడం 1976మార్చి నుండి ప్రారంభమవుతుంది. టర్కీ, రాజస్థాన్, సూర్యాపేటలలో ప్రపంచబ్యాంకు సిఫారసు చేసిన పద్ధతులను ఆంధ్ర రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద అనుసరించడానికై ఈ రుణాన్ని ప్రధానంగా ఇస్తున్నారు. గత సంవత్సరం రాజస్థాన్‌లో ప్రపంచబ్యాంకు సూచించిన పద్ధతులను అనుసరించకపోవడంవల్ల వ్యవసాయ ఉత్పత్తి 30నుండి 40 శాతం పెరిగింది.

ఈ విస్తృత సేద్య పద్ధతులను పోచంపాడు ప్రాజెక్టు క్రింద వస్తున్న ఆరేళ్లకాలంలో అమలుపరుస్తున్నారు. ప్రపంచ బ్యాంకు బృందం కూడా ఈ ప్రాంతానికి వెళ్ళి చూచి సంతృప్తిని ప్రకటించింది. ఇతర ప్రధాన ప్రాజెక్టుల క్రింద సాగవుతూండే భూములలో కూడా ఈ విస్తృత సేద్యపద్ధతులను ఇప్పుడు అమలు జరిపి చూస్తారు.

భారత ప్రభుత్వంతోను ప్రపంచ బ్యాంకుతోను జరిపిన సంప్రతింపులను అనుసరించి వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలను ఆయా అంశాల వారీగా కాకుండా కాలం కొద్దిగా ఇస్తారు. భారత ప్రతి కాలం నిర్ణీత దినాలలో గ్రామస్థులను కలిసి ఉత్తమ వ్యవసాయ పద్ధతులను కాపాడవలసిన ఏర్పాటులను గురించి తెలుపుతారు. ఈ విస్తరణ కార్యక్రమాలను ఎక్కువ విస్తీర్ణాలకు విస్తరించి కొద్ది కాలంలో మొదటగా దాని పంపిణీ కార్యక్రమాలను అవ్వగించడం అదనంగా తప్పనిసరి చేయకుండా వ్యవసాయ ఉత్పత్తులను ఎలా పెంచాలో రైతులకు తెలపడానికే ఉపన్యాసాలను కార్యక్రమాలను నిర్వహిస్తారు.

తుంగభద్ర ప్రాజెక్టు క్రింద రాయలసీమ ప్రాంతంలో వ్యవసాయాన్ని అభివృద్ధిపరచడానికి సుమారు బ్యాంకు రుణాన్ని ఎలా వినియోగిస్తారు. అధికార వర్గాల కథనాన్ని అనుసరించి వ్యవసాయాన్ని విస్తృత ప్రాతిపదికపై అభివృద్ధి పరచడానికి రాష్ట్రంలో కనీసం పరుతులను అనుసరించాలి ఉండటం ఇది మొదటిసారి

జూరాల, నాగార్జునసాగర్ క్రింద 20 లక్షల ఎకరాలు, పోచంపాడు ప్రాజెక్టు క్రింద రెండు లక్షల ఏబది వేల ఎకరాలు తుంగభద్ర క్రింద లక్ష ఏడు వేల ఎకరాలు సాగవుతున్నది

విశాఖలోని పాలిమర్స్ సిబ్బంది సమ్మె విరమణ

విశాఖపట్టణం జూలై 15 (పి.టి.ఐ)

పల్లాలెశ్వర్ శ్రీకాకుళం జిల్లాలోని పాలిమర్స్ సంస్థ కార్మికులు తమ సమ్మెను నేడు విరమించారు.

వేతనాల పెంచి చెల్లించడం కారణంగా 555 రోజులుగా సమ్మె జరుగుతున్నారు.

అచ్యుతమీనన్ మాస్కో పయనం

న్యూఢిల్లీ, జూలై 15

కేరళ ముఖ్యమంత్రి అచ్యుతమీనన్ చికిత్సకై నేడు మాస్కోకు బయలుదేరి వెళ్ళారు.

ఉత్పాదన హెచ్చింపు

పారిశ్రామికి పేత్తలకు రఘునాథరెడ్డి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 15 (యు.ఎన్.ఐ)

సిబ్బంది రిటెంచ్‌మెంట్లు, లేఆఫ్‌లు లాకౌట్లు మానుకొని పరిశ్రమలలో పని చేయవలసిందిగా పారిశ్రామికవేత్తలకు కార్మికులకు ప్రత్యేకించి కార్మికులకు ఉత్పత్తిని పెంచడానికి తోడ్పడవలసిందిగా కార్మికమంత్రి శ్రీ కె.వి. రఘునాథరెడ్డి పరిశ్రమల యజమానులకు విజ్ఞప్తి చేశారు.

నేటిరాత్రి 'ఆకాశవాణి'లో ప్రసంగిస్తూ పరిమితమైన పేరిట కనబరిచిన చర్యలను తిలపరరావలి అయన హెచ్చరించారు. కార్మికులు పరిశ్రమలో దేశభక్తిని వ్యక్తపరచాలనీ పాదనకు వినియోగించుకోవాలని వారి బాధ్యతగల కోర్కెలను తీరుస్తామని శ్రీ రఘునాథరెడ్డి అన్నారు.

కార్మికులు, యజమానులు ఇద్దరికీ సేవా సమాన బాధ్యతలు ఉన్నాయని ఉత్పత్తిని పెంచడానికి కృషిచేయవలసిందని ఆయన విజ్ఞప్తి చేశారు

ఉత్పత్తి ఉద్యోగావకాశాలు పెరిగే విధంగా పరిశ్రమలు పూర్తి ఉత్పాదక శక్తిని వినియోగించుకోవాలని ఆయన అన్నారు.



అంతరిక్షంలో సంధానానికి నాందిగా నేడు కక్ష్యలో ప్రవేశించిన సోయుజ్ అపోలో వాహనంలో పయనిస్తున్న సోయుజ్ వ్యోమగాములు లియోనోవ్, కుబాసోవ్; అమెరికా రోదసియాత్రికులు, స్టాఫర్డ్, బ్రాండ్, స్లేటన్. వ్యోమనౌకల సంధాన ప్రయోగాన్ని అక్కడి లియోనోవ్ రికార్డు చేశారు.

అపోలో, సోయుజ్ సంధానానికి నాందిగా రష్యా, అమెరికా రోదసీనౌకల ప్రయోగం

మాస్కో, జూలై 15 (పి.టి.ఐ)

అమెరికా వ్యోమనౌక అపోలోతో గురుత్వాకర్షణలేని అంతరిక్షంలో సంధానానికి నాందిగా రష్యా రోదసీనౌక సోయుజ్‌ను నేడు రష్యా కక్ష్యలోకి ప్రయోగించింది.

సోవియట్ వ్యోమగాములు అలెక్సీ లియోనోవ్, వాలెరీ కుబాసోవ్ సోయుజ్ వ్యోమనౌకలో అంతా సవ్యంగా ఉన్నదని, పెందలుకు ఏడుకిలోమీటర్ల వేగంతో రోదసీనౌక పయనిస్తున్నదని ప్రయోగం జరిగిన కొద్దిసేపటికి భూమికి సందేశం పంపించారు.

మర్య ఆసియాలోని సైక్ మూర్ ప్రయోగ కేంద్రంనుండి భారత కాలమానం ప్రకారం సాయంత్రం 6 గంటల 50 నిమిషాలకు సోయుజ్‌నౌకను కక్ష్యలోకి ప్రయోగించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ ప్రయోగాన్ని టెలివిజన్‌లో చూపించారు.

అమెరికా రోదసీనౌక అపోలోను వ్యోమగాములు థామస్ స్టాఫర్, థామస్ బ్రాండ్, డొనాల్డ్ స్లేటన్‌లతో అంతా సవ్యంగా ఉన్నదని, పెందలుకు ఏడుకిలోమీటర్ల వేగంతో రోదసీనౌక పయనిస్తున్నదని ప్రయోగం జరిగిన కొద్దిసేపటికి భూమికి సందేశం పంపించారు.

వ్యోమనౌకల ప్రయోగాలను రష్యా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నేవ్, అమెరికా అధ్యక్షులు ఫోర్డ్, టెలివిజన్‌లో వీక్షించారు. వ్యోమనౌకల సంధాన కార్యక్రమం నిర్ణయించినట్లుగానే జరగాలని వారిద్దరూ ఆకాంక్షించారు.

భారత కాలమానం ప్రకారం గురువారం రాత్రి 8 గంటల 18 నిమిషాలకు, సోయుజ్ అపోలో సంధానం జరుగుతుంది. ప్రయోగాలు ఆరు రోజులపాటు జరుగుతాయి.

ఈ ప్రయోగాలద్వారా ఎక్కువగా లాభం పొందేది రష్యాయేనంటూ పత్రిక విమర్శలను సోవియట్ అధ్యక్షుడు ఎ. పి. ఎన్. అందించినది.

ఐదు కొత్త తపాలా బిళ్ళల విడుదల

హైదరాబాద్, జూలై 15

ఐదు కొత్త తపాలా బిళ్ళలను ఆంధ్ర సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ పి ఎన్ రావులారి నేడు విడుదల చేశారు.

ఈ కొత్తతపాలా బిళ్ళలను తపాలా బిళ్ళలపేరిటేలక్షణాలతో ఇతరులు కూడా సేకరిస్తున్నారు. ఈ కొత్త తపాలా బిళ్ళలను కొనడానికి నేడు ఆంధ్ర పోస్టల్ వద్దకు జనం విపరీతంగా వచ్చారు.

చేనేత పరిశ్రమాభివృద్ధికి వ్యవస్థాపరమైన మార్పులు

త్వరలో చర్యలు గైకొనడానికై దక్షిణ రాష్ట్రాల మంత్రులకు కేంద్రం హామీ

న్యూఢిల్లీ, జూలై 15 (యు.ఎన్.ఐ., పి.టి.ఐ.)

చేనేత పరిశ్రమను అభివృద్ధిపరచి, అది పనిచేసే తీరును మెరుగుపరచే దానికిగాను చేనేత పరిశ్రమాభివృద్ధి కమిటీ సర్వేను నియమించడంతోనే చేనేత పరిశ్రమలో వ్యవస్థాపరమైన మార్పులు తీసుకురావలసి. చేనేతకార్మికుల స్థితిగతులను మెరుగుపరచడానికి వచ్చే కొద్ది కాలంలో నిర్మాణాత్మకమైన చర్యలు గైకొంటారు

కాబినెట్ మంత్రి శ్రీ పి. రలోపాధ్యాయ నేడిక్కడ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల చేనేత మంత్రులతో జాగ్రత్తం చేశారు

ఈ మూడు దక్షిణరాష్ట్రాల చేనేత శాఖా మంత్రులు, చేనేత రాష్ట్ర పరిశ్రమలశాఖ కార్యదర్శి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కూడా కలుసుకొని, చేనేతపరిశ్రమ ఇబ్బందులు పరిష్కారానికి గైకొనవలసిన చర్యలను గూర్చి వివరిస్తూ ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ చేనేత మంత్రి, దక్షిణ రాష్ట్రాల చేనేతమంత్రుల కమిటి కన్వీనర్, శ్రీ కె.వి. శేషయ్య నేడిక్కడ విలేకరులతో తమ కోర్కెలను పొందుపరుతూ చెలాయించడానికి జాగ్రత్తం చేపారని చెప్పారు.

నిల్వలు పేరుకుపోయిన చేనేతవస్త్రాలు విడుదలకై ఇటీవల ముప్పాతిక శాతం జరిగిన నష్టాలకోసం రూపాయల మొత్తాన్ని గ్రాంటుగా పరిగణించాలని మరో అరకోటి రూపాయలను ఆప్పుగా మంజూరు చేయాలని ప్రధానికి సమర్పించిన విజ్ఞాపన పత్రంలో కోరారు.

దేశంలో తయారయ్యే చేనేత వస్త్రాలలో 50శాతం వస్త్రాలను ఈ జాతీయ దక్షిణ రాష్ట్రాలే ఉత్పత్తి చేస్తున్నాయి.

దోపతులు, చీరలు ఉత్పత్తిని పూర్తిగా చేనేత రంగానికి రిజర్వు చేయాలని వారు కోరారు.

ప్రతి, నూలు, దారం నాణ్యతగా ఉండేందుకు కర్మాగారాలకు సరఫరా చేయడానికి మంత్రి శ్రీ రలోపాధ్యాయ అంగీకరించారు. కొన్ని రకాల కలలోను వస్త్రాల ఉత్పత్తిని కూడా చేనేతరంగానికి కేటాయించే విషయం, విక్రయించడం నూలును వేడుగా చేనేత కేంద్ర సహకార సంఘాలకు సరఫరా చేసే విషయంకూడా జాతీయమం త్రిత్వాలు పరిశీలిస్తున్నవి.

కేంద్ర తమిళనాడు ప్రభుత్వం శ్రీ కరుణానిధి కమిటీ నివేదికలో పేర్కొన్న అనేక విషయాలు అమలుకు తక్షణం కార్యక్రమాలు ప్రారంభిస్తున్నారు.

అద్దకం రంగులు రసాయనాల తయారీకి నగరంలో పరిశ్రమలు

న్యూఢిల్లీ జూలై 15 (యు. ఎన్. ఐ.పి.టి.ఐ)

అనుకూల పరిశ్రమ అభివృద్ధికి అనుకూలమైన రసాయనాల అద్దకం రంగులు మొదలైనవి ఉత్పత్తిచేయడానికి హైదరాబాద్‌లో పరిశ్రమల సముదాయాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోచిస్తున్నట్లు రాష్ట్ర చేనేత శాఖామంత్రి శ్రీ కె.వి. శేషయ్య నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు చెప్పారు. రాష్ట్రం ఏటా కోటి రూపాయల మేరకు ఈ వస్తువులను దిగుమతి చేసుకుంటున్నదని ఆయన చెప్పారు.

పట్టు పరిశ్రమాభివృద్ధికి హైదరాబాద్ సమీపంలో 4 వందల ఎకరాలలో మల్బరీ తోటల పెంపకాన్ని చేపడతట్లు ఆయన చెప్పారు.

పేదరికం నిర్మూలనకు కృషి ముఖ్యమని ప్రధాని ఇందిర సూచన

న్యూఢిల్లీ, జూలై 15 (పి.టి.ఐ)

దేశంలో పేదరికాన్ని నిర్మూలించడానికి ఏ మార్గాలు విద్యావిధానాలు, కార్యక్రమాలు నిరంతరకృషి మాత్రమే దానికి మార్గమనీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పేర్కొన్నారు

తమ నివాసంవద్ద నేడు సిఖ్ సంఘాల ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పై వివరాలు చెప్పారు.

దేశంలో ప్రకృతివలన లోపించడంవల్లనే అభివృద్ధిలక్ష్యాలను పూర్తిగా అందుకుంటున్నప్పటికీ సాధ్యం కావడంలేదనీ, ప్రజల సహకారంతో వాటిని పూర్తి చేయగలమని నిశ్చయిస్తున్నామనే అమె అన్నారు.

అభివృద్ధిసాధనకు మార్గాన్ని పభుత్వం చూపుతుందనీ, అయితే కృషిచేయవలసింది ప్రజలేనని అమె అన్నారు.

మైనారిటీల ప్రయోజనాల రక్షణయే ఎప్పుడూ ప్రభుత్వ విధానంగా ఉంటున్నదని అమె అన్నారు.

రాష్ట్రంలో బియ్యం ధరలు గణనీయంగా తగ్గుదల

హైదరాబాద్ జూలై 15 (పి.టి.ఐ)

రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కార్యాలయం జరిపిన సర్వేను అనుసరించి ఈ నెల 11వ తేదీతో అంతమైన వారంలో రాష్ట్రంలోని పెక్కు స్థలాలలో బియ్యం ధరలు మరింత తగ్గాయి కొన్నిచోట, పప్పుల గోధుమ ధరలు కూడా కొంత తగ్గాయి. కూరగాయలు, పప్పుల ధరలు వింతగా ఉన్నాయి

వరంగల్‌లో సూపరి వర ధరలు క్వింటాలుకు 152 రూపాయల నుండి 131 రూపాయలకు, హనుమకొండ 120 రూపాయల నుండి 105 రూపాయలకు విజయవాడలో అత్యుత్తమ 180 రూపాయల నుండి 116 రూపాయలకు నెల్లూరు రకం 130 నుండి 116 రూపాయలకు తగ్గాయి.

హైదరాబాద్‌లో కిలోకొద్దుల ధరలు అరు రూపాయలు, పర్వతగిరి ధరలు ఐదు రూపాయలు తగ్గాయి. వరంగల్‌లో ఈ రెండు రకాల కొన్నుల ధరలు ఏడు రూపాయలు, 18 రూపాయల చొప్పున తగ్గాయి. హైదరాబాద్‌లో సజ్జల ధరలు క్వింటాలుకు 140 నుండి 125కు తగ్గాయి. హైదరాబాద్‌లో బిపి గోధుమ ధర ఎనిమిది రూపాయలు తగ్గింది. సర్బతి గోధుమ ధర వింతగా ఉన్నది.

మద్రాసులో ఎల్.ఐ.సి. భవనం దగ్గర ప్రదూదవశాత్తుకాదు

పోలీసు అధికారుల ప్రకటన

మద్రాస్ జూలై 15 (యు ఎన్ ఐ)

మద్రాసులోని జీవితబీమా సంస్థ (ఎల్.ఐ.సి) భవనం దగ్గరజరిగిన పేలుడు ప్రదూదవశాత్తు సంభవించినదే సిద్ధాంతం సరియైనదని పోలీసు ప్రధాన కేంద్రం జారీచేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

దర్యాప్తులో కొన్ని ఆధారాలు దొరికాయనికూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు. భవనాన్ని నేడు తనిఖీచేసిన ముఖ్యమంత్రి కరుణానిధి కూడా అధికారుల అభిప్రాయంతో ఏకీభవించారు.

భీమాసంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీఆర్. కృష్ణప్రసాదికూడా నేడుభవనాన్ని తనిఖీ చేసారు పోలీసులు ఒకవ్యక్తిని ప్రశ్నించడం ప్రారంభించారు.

రాష్ట్రంలో 6వేలటన్నుల సూకల కొనుగోలుకు తమిళనాడుకు అనుమతి

మద్రాసు జూలై 15 (యు ఎన్.ఐ)

ఆంధ్ర ప్రదేశ్ నుండి అరు వేల టన్నుల సూకల కొనుగోలుకు తమిళనాడు ప్రభుత్వానికి కేంద్రం అనుమతి ఇచ్చినదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడిక్కడ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో మార్కెట్‌లో సూకల కొనుగోలుకు అనుమతి ఇవ్వాలనికేంద్రాన్ని తాను కోరామని, సూకల ప్రత్యేక శ్రీ వెంగళరావు అంగీకరించారని ఆయన అన్నారు.

పారిశ్రామికాభివృద్ధి సాధనకు క్రమశిక్షణ, నిరంతర రామకృషి ముఖ్యం

రాష్ట్ర పారిశ్రామిక సంఘాల సమాఖ్య ప్రారంభోత్సవంలో మంత్రి బిసిరెడ్డి వివరణ

హైదరాబాద్, జూలై 15 (హి స.)

విద్యావంతులైన యువకులలో నేడు పెరుగుతున్న నిరుద్యోగులుగానే ఉండిపోవడం జాతిలోని నైపుణ్యాన్ని, అనంత్య పని పెంచుతుందనీ ఉపరిసిన రీతుల్యాలికి, దేశానికి శేయస్కరం కాదనీ రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ బిసిరెడ్డి నేడు ఇక్కడ అన్నారు

మల్లేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ గిల్డు సంస్థ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ అసోసియేషనుకు శ్రీ బిసిరెడ్డి నేడు ప్రారంభోత్సవం జేశారు ఈ సందర్భంగా నిరుద్యోగులైన విద్యావంతులకు, కొత్త పారిశ్రామికులకు స్వయం ఉపాధి కల్పించడంలో రాష్ట్రప్రభుత్వం దేశంలో మిగతా అన్ని రాష్ట్రాలకన్నా ముందంజ వేసిందనీ తమ సమస్యలన్నీ కేంద్రంతూడా గుర్తించి దనీ అయన అన్నారు

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి పొరపాటుకై రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదనీ పారిశ్రామికాభివృద్ధిద్వారా మాత్రమే అభివృద్ధి స్థిరత్వం పొందగలదనీ గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా ముందుకు సాగిందని బిసిరెడ్డి అన్నారు.

(మిగతా 3వ పేజీలో)

ఎనిమిది రేవులలో టారిఫ్ రేట్లు హెచ్చింపు

న్యూఢిల్లీ, జూలై 15 (యు.ఎన్ ఐ)

ఎనిమిది ప్రధానరేవుల టారిఫ్‌రేట్లను పెంచారు. ఈ రేట్లలో సమతూర్పు పొరబ్యాన్ని బట్టి ఈ టారిఫ్‌రేట్లు ఉంటాయి.

గడచిన కొన్ని సంవత్సరాలలో ఆన్ని రేవుల నిర్వహణ వ్యయం చాలా పెరిగింది రేవులలో కట్టించే సౌకర్యాలుగాను, రేవుల నిర్వహణ వ్యవస్థ సమకూరేసే వాటిలో చాలకుండా ఉన్నాయి.

మన దేశపు రేవులకు 70 నుండి 80 శాతం మేరకు విదేశీ నౌకలే వస్తుంటాయి. ఏటికి తక్కువగా జాప్యం చేయడం జాతీయ ఆదాయానికి నష్టం కలుగుతున్నది.

టారిఫ్ రేట్లను పెంచిన ఎనిమిది రేవులు బొంబాయి, కలకత్తా, మద్రాస్, కొచ్చిన్, కాండ్ల, మార్మగోవా, పారాదీప్, విశాఖపట్నం ప్రస్తుతం ఈ ప్రధాన రేవుల మొత్తం ఆదాయం 180 కోట్లు. టారిఫ్ రేట్ల హెచ్చింపువల్ల ఈ ఆదాయం 30 నుండి 35 శాతం పెరుగుతుంది.

అస్సాంలో వరదలు

సుమాలిగర్ వద్ద పరిచేలు జలమయం

గౌహతి జూలై 15 (పి. టి. ఐ)

శివసాగర్ జిల్లాలోని బ్రహ్మపుత్ర ఉపనది దవసిరికి వరదలు వచ్చి సుమాలిగర్ వద్ద ఒడ్డులొదిలి ప్రవహిస్తున్నది. పెక్కు వరి చేను ప్రాంతాలు వరద నీరు నుండిగి పోయాయి

అలూమినియం ధరపై పాక్షికంగా కంట్రోలు తొలగింపు

న్యూఢిల్లీ, జూలై 15 (యు.ఎన్ ఐ, పి.టి.ఐ)

కేంద్ర ప్రభుత్వం నేడు రాత్రి ప్రకటించిన అలూమినియం పరిశ్రమ సమగ్ర మార్పుకు నిదానంలో, అలూమినియం ధరలపై పాక్షికంగా కంట్రోలును తొలగించింది

దేశంలో అలూమినియం ఉత్పత్తిదారు అందరూ తాము ఉత్పత్తిచేసే మొత్తం అలూమినియంలో 55 శాతం కేంద్ర ప్రభుత్వానికి "లెవీ లోహం"గా ఇవ్వాలి ఈ విధంగా లెవీగా ఇచ్చే లోహానికి అయా ఉత్పత్తిదారుల ఉత్పాదన వ్యయం ప్రాతిపదికగా ధర నిర్ణయిస్తారు

లెవీ ఇవ్వగా మిగిలిన 45శాతం అలూమినియం లోహాన్ని ఉత్పత్తిదారులు స్వేచ్ఛా విపణిలో విక్రయించుకోవచ్చు.

ఐతే స్వేచ్ఛావిపణిలో విక్రయించే 45 శాతం లోహం పంపిణీ పై కూడా కంట్రోలు మరికొంతకాలంపాటు కొనసాగుతుంది ఈ కొత్త విధానం ఎలా పనిచేస్తుందో ప్రభుత్వం కొంతకాలంపాటు గమనిస్తుంది.

అలూమినియం పరిశ్రమకు సరఫరాచేసే విద్యుత్శక్తిపై కూడా ఈ రోజు ఎడుతుంది 11 పైసలు పన్ను ఉన్నది

అలూమినియం కంట్రోల్ ఉద్యోగుల ప్రభుత్వం తగువిధంగా సవరించినది.

జె. పి. అరెస్టుకు కారణాలపై ప్రధాని వివరణ

న్యూఢిల్లీ జూలై 15 (యు.ఎన్ ఐ)

దేశ పరిస్థితి పెద్ద మూలం తమకాన్ని కొనసాగిస్తున్న పక్షంలో ఇందిరాగాంధీ ప్రజాస్వామిక స్వేచ్ఛకు తీరని విఘాతం ఏర్పడేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు

అరెస్టుచేసిన జాయకుల అందరినీ విడుదల చేయాలని కోరడం అమెరికాలోని ప్రముఖ శాసనవేత్త విక్రమాలు జాకబ్ జావిట్స్ ప్రోక్ పంపిన కేబుల్‌కు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు ఇలా బదులు పెట్టినట్లు ఆయన చెప్పారు.

"మీరు శాంతియుతవిధానాలు ప్రోత్సహించేలాగాని తాత తెలుసు కాని ఇక్కడి వ్యవహారాలను గురించి మీకు పరియైన సమాచారం అందినట్లు నేను భావించలేక పోతున్నాను శ్రీ జయ ప్రకాశ్ నారాయణ్ కాలాంతంగా ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ ముఖ్యంగా వన్న వ్యతిరేకిస్తూ ఉద్యమం నడిపిస్తున్నారు. అయినా మేము అయన ఉద్యమానికిగానీ, శాంతి స్వాతంత్ర్యాలకు విఘాతం కలిగించి ప్రయత్నాలేమీ చేయలేదు.

మహాత్మాగాంధీ సత్యాగ్రహం, సహనం, అహింసలను, కైస్తవులవల్ల విమర్శకు గురిగావుతున్న హింసా మతోద్యమాలను ఆర్ ఎస్ ఎస్‌లో ఇటీవల అయన ఎత్తిచూపారు అదే సమయంలో జాతీయ తీవ్రవాదులను కూడా తర్కగోచరాలు ఈ రెండు వర్గాలకూ ప్రజాస్వామ్య వ్యవస్థలో స్థానం లేదు. తన ఉద్యమానికి ప్రజల సహకారం పోకడంతో శ్రీ జయ ప్రకాశ్ నారాయణ తిరుగుబాటు లేదా లేని స్థితికి పోలీసు చేతు పనిచేస్తారు ఈ పరిణతిచ్చిన్నారే నేను ఈ తీవ్రతనర్తు తీసుకొనేలేదు అని అమె అలేఖలో తెలియజేశారు.

పెట్రోల్ డీలర్ విడుదలకు సుప్రీం కోర్టు ఉత్తర్వు

న్యూఢిల్లీ, జూలై 15 (పి.టి.ఐ)

ఉత్తర ప్రదేశ్‌లోని ఒక పెట్రోల్ డీలర్‌ను 1974 నవంబర్ 22 నుండి అంతరంగిక భద్రతాచట్టం క్రింద నిర్బంధంలో ఉంచడం చట్టవిరుద్ధమని సుప్రీంకోర్టు నేడు తీర్పు ఇచ్చింది. ఆ [illegible] నేడు పరిసమాప్తి ఇవ్వాలనీ ఈ తీర్పు తక్షణం విడుదల చేయాలని ఆదేశించినది.

పంచాంగం

బుధవారం, జూలై 16

స్వస్తిశ్రీ శోభకృన్నామ సంవత్సరం ఆషాఢ శుక్ల అష్టమి మధ్యాహ్నం గం. 12-24 నిం॥ వరకు. తదుపరి నవమి తిథి మధ్యాహ్నం గం. 2-12 నిం॥ వరకు తర్వాత స్వాతి. వర్జ్యం పొద్దుటం గం. 7-39 నిం॥ వుంది రాత్రి గం. 9-13 నిం॥ వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము కొత్తవ్యాపారముల ప్రారంభమునకూ, ప్రయాణములకూ ఉద్యోగ పయత్నములకూ, గృహప్రవేశమునందు మార్పులకూ శుభముకాదు.

మధ్యాహ్న పాయం సమయములు శ్రీకారంగ సంబంధ విషయములకూ, విహారంగ పనులకూ శుభము కాదు

వ్యాపారరంగం:- విదేశ వంగారములు స్థాపకులు, స్టేర్లు ధర తగ్గును. కూనెలు మూనెగింజలు. ప్రతి జనవార యదాతథముగా సుంచును.

ఆంధ్రభూమి

బుధవారం, జూలై 16

తెలుగు సినీ పరిశ్రమ

"సంక్షోభం" లో పడిన తెలుగు

చలనచిత్ర పరిశ్రమకు తోడ్పడటానికిగాను తెలుగు సినీకళాకారులు తమ పారితోషికాలను తగ్గించుకోడానికి "సూత్రప్రాయంగా" అంగీకారానికి వచ్చినటు మద్రాసు నుండి వార్త:- సినీ కళాకారుల సంఘం అధ్యక్షులు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి శ్రీ సి. నాగభూషణం ఈ విషయాన్ని వెల్లడిస్తూ సంఘ సభ్యులు 850 మంది ఆగస్టు 15 వ తేదీనుండి ఈ నిర్ణయాన్ని పాటిస్తారని, కొత్త చిత్రాలకే ఇది వర్తిస్తుందని చెప్పారు:- కళాకారులు షూటింగ్ వేళలను నిక్కచ్చిగా పాటిస్తారని, షెడ్యూలు ఉదయం 9 గంటల నుండి సాయంకాలం 6 గంటలవరకు సాగుతుందని కూడా చెప్పారు:- సంఘ ప్రతినిధులు, నిర్మాతల ప్రతినిధులతో ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటుచేశారు:- పరస్పర అవగాహనతో ఈ నిర్ణయాలను అమలు జరుపుతున్నారు:- ఆదివారాలు సెలవు దినాలుగా పరిగణిస్తారు:- ఈ నిర్ణయాలను అమలుజరపడంతో పరిస్థితి చాలావరకు మెరుగవుతుందని శ్రీ గుమ్మడి ఆశాభావం వ్యక్తం చేశారు:-

తెలుగు చలనచిత్ర పరిశ్రమ చారిత్రక కారణాలవల్ల మద్రాసులో స్థిరపడిఉన్నది:- పరిశ్రమ అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నది. సంక్షోభాలకు లోనైనది:- అయినా వృద్ధి చెందుతూనే వచ్చింది:- సంఖ్యారీత్యా దేశంలో మన చిత్ర పరిశ్రమది రెండవ స్థానం:- హిందీ తర్వాత స్థానం మనదే:- తమిళ పరిశ్రమను కూడా వెనుక వేశాము:- అయితే ప్రస్తుతం మద్రాసు సినీ పరిశ్రమ సంక్షోభంలో పడ్డది:- కనీవినీ ఎరుగని సంక్షోభమంటున్నారు:- కొన్ని సూడియోలు మూతబడ్డాయి:- కొందరు పరికరాలను అమ్ముకున్నారు:- పరిశ్రమ నిలువునా కూలిపోతుందనే భయాందోళనలు వినవస్తున్నాయి;- కాని అలాంటిదేమీ జరగదు:- చలనచిత్ర నిర్మాణం ఈ నాడు భారీపరిశ్రమగా మారింది:- దేశ ప్రజల ఏకైక వినోద సాధనం అది:- ఏటేటా కథా చిత్రాల నిర్మాణం పెరుగుతున్నదే తప్ప తగ్గడంలేదు:- పోటీలేని మహరాజుగా వెలిగిపోతున్నది:- టెలివిజన్ మన దేశంలో సినిమాకు పోటీగా రూపొందడం ఇప్పటి జరగని విషయం. కనుక సినిమా స్థానానికి ఏమాత్రం ధోకాలేదు:- దాని ఏలుబడిని మరొకటి చేజిక్కించుకోవడం సాధ్యంకాదు:-

నిజమే:- తెలుగు చిత్రపరిశ్రమ చిక్కుల్లో ఉన్నమాట కూడా అంతే నిజం:- కారణం చలనచిత్రాలకు గిరాకీ లేకకాదు:- గిరాకీ బ్రహ్మాండంగా ఉన్నది:- ప్రపంచంలో ఇతర భాషలు జరుగుతున్నటుగానే మన రాష్ట్రంలో కూడా సినీతారలను ప్రజలు ఆకాశం నుండి ఊడిపడ్డ గంధర్వులుగా పూజిస్తున్నారు:- టిక్కట్లను బ్లాక్ మార్కెట్‌లో రెటింపు, మూడురెట్లధరకు కొంటూఉన్నారు:- గిరాకీ అంత ఎక్కువగా ఉన్నా పరిశ్రమ మాత్రం సంక్షోభంలో పడింది:- విడూరమేకాని నిజం కూడా:- ఈ పరిస్థితికి చిత్ర నిర్మాతలు మరొకరిని నిందించి ప్రయోజనంలేదు:- ఇదివారి స్వయం కృతం:- స్వలాభతః సినిమా నిర్మాణం లాభదాయ వ్యాపారం అనుటిది:- చిత్రం బాక్సాఫీసును బద్దలు కొట్టిందా నిర్మాత, పంపిణీదారు కూడా బంగారం పండించుకుంటారు దెబ్బతిన్నదా నిర్మాత సోదిలో లేకుండా పోతాడు:- కొన్ని సందర్భాలలో పంపిణీదారు కూడా దెబ్బతినవచ్చు:- పరిశ్రమ మరింత హేతుబద్ధమైన వ్యవస్థ ఏర్పరచుకుంటే పరిస్థితి ఇలా అధ్వాన్నంగా ఉండనక్కర లేదు:- పరిస్థితి ఎలా ఉందంటే దీనిలోకి రకరకాలవారు ఆకర్షితులవుతుంటారు - సినిమా నిర్మాణాన్ని వృత్తిగా చేపటినవారు ఒక వంకఉంటే, ఔత్సాహికులు మరోవంక ఉన్నారు:- వారికి ఇందులో కనబడే ఆకర్షణలువేరు:- చేతులు కాల్చుకొనివారిదారిన వారు పోతారు:-

కాని సంక్షోభానికి కారణాలు అధిగమించడానికి వీలులేనివి కావు:- మన మార్కెట్ పరిమితమైనది. ఇటీవల రాష్ట్రపరిధులలోనేకాక దేశంలో మరికొన్ని పరిమిత కేంద్రాలలోనే అయినా మార్కెట్ కొంత పెరిగినమాట నిజమే:- తియేటర్ల సంఖ్యకూడా పెరిగినమాట నిజమే:- చిత్రాలు చూస్తున్న జనసంఖ్య పెరిగిన మాట అంతకంటేనిజం:- చిత్రాలన్నిటికి కలిపివేరసివస్తున్న ఆదాయం కూడా పెరిగింది:- కాని విడివిడిగా లెక్కచూచుకున్నప్పుడు చాలా చిత్రాలు దెబ్బతింటున్నాయి:- కారణం అర్థంచేసుకోవడం పెద్దకష్టమైన పనికాదు:- యేడాదికి 70 కి పైగా చిత్రాలు వస్తున్నాయి:- ఒక దానిమీద ఒకటి విడుదలవుతున్నాయి:-నిర్మాణవ్యయం రాబడి పెరిగిన దామాషాలోతాత విపరీతంగా పెరిగిపోయింది:- అనవసరమైన వ్యయం ఎక్కువైంది:- ఉదాహరణకు ఒక పాట చిత్రీకరణకు హిమాలయలనుండి కన్యాకుమారివరకు ఎన్నో లొకేషన్లకు వెడుతున్నారు:- ఇలాటి మితిమీరిన వ్యయం ఒక సంప్రదాయంగా మారిపోయింది:- నిర్మాతలు ప్రచార ప్రకటనలలో దీన్ని గొప్పగా చెప్పుకుంటున్నారు:- కనుక నిర్మాణ వ్యయం పెరగడానికి తారల పారితోషికాలొక్కటే కారణంకాదు:- తారలు తమ పారితోషికాలను తగ్గించుకోడానికి నిర్ణయించడం హర్షించదగిన విషయమే - కాని ఈ తగ్గింపు చిన్న నటీనటులకు శిక్షగా పరిణమించకుండా చూడవలసిన అవసరం ఉన్నది - నిర్మాతలు ఇతర తాత్కాలికర్తనాన్ని పాటించాలి:- కథాబలం లేకున్నా అందమైన లొకేషనలో జరిపిన చిత్రీకరణ, భారీసెటింగులు వయ్యారిభామల వంపు సొంపుల ప్రదర్శనలతో జనాన్ని ఆకర్షించవచ్చునన్న ధీమా నిర్మాతలలో కనబడుతున్నది:- అందుకే ఆత్మను ఉపేక్షచేసి అలంకారాలకోసం డబ్బు వెచ్చిస్తున్నారు:- కాని కథాబలంలేని బాహ్యాలంకారాలు డబ్బుదండుగే తప్ప మరొకటి కాదని అనుభవంమీద కూడా తెలుసుకోవడంలేదు:- రంగుల వైభవం, తారాబలం తమను కడతేర్చలేవని గ్రహించలేక పోతున్నారు:- అందుచేతనే పరిశ్రమలోని మూడు రంగాలమా అంటే నిర్మాణం. పంపిణీ ప్రదర్శన రంగాలనూ క్రమబద్ధం చేయడం ఎంతైనా అవసరం:- ముడి ఫిలిం కంటోళ్లు సరుకు:- దాన్ని వ్యర్థంచేయ నివ్వరాదు:- తాడూ బొంగరం లేని వారిని ప్రోత్సహించరాదు:- అలాగే నిర్మాత, పంపిణీదారు కలిసి కూర్చుని విడుదల తార్యక్రమాలను అందరికీ లాభదాయకంగా ఉండేటటు క్రమబద్ధం చేసుకోవాలి:- సంక్షోభమో అని నెత్తినోరూ బాదుకోవడం. ప్రభుత్వం చేయూతనిచ్చి బయటపడేస్తుందేమోనని ఆశారణ ఆశలు పెంచుకోవడం కాకుండా స్వచ్ఛందంగా పరిశ్రమ నియమనిగ్రహాలను, క్రమశిక్షణను పాటించడం అవసరం.

అభివృద్ధి సాధన కృషిలో ప్రభుత్వానికి తోడ్పాటునై ప్రజా కమిటీల ఏర్పాటు

కడెం కాంగ్రెస్ కార్యకర్తల శిబిరంలో ముఖ్యమంత్రి జలగం వెంగళరావు సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 15

20 సూత్రాల కార్యక్రమం అమలులో పథాని శ్రీమతి ఇందిరా గాంధీకి అండగా నిలవాల్సిన అవసరాన్ని గురించి ప్రజలకు తెలియ జెప్పడానికి వివిధ సాయిలలోని కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అన్నారు.

ఆదిలాబాద్ జిల్లాలోని కడెంవద్ద నిర్వహిస్తున్న జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల శిబిరంలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రసంగిస్తూ పైసూచన చేశారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చేస్తున్న కృషికి తోడుగా ప్రజాకమిటీలను ఏర్పాటుచేసి అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించాలని ఆయన అన్నారు

కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీలనుఅమలుజరపడానికి తగు కృషిచేయడానికి వీలుకలిగించేందుకే దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించడం జరిగిందనిఆయన అన్నారు

రెండు రోజుల పాటు జరిగే ఈ శిబిరానికి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి వెంకటసుబ్బారాయణ ప్రారంభోత్సవం చేశారు జిల్లాకు చెందిన కార్యకర్తలు, పార్టీ సభ్యులు, పార్లమెంటు సభ్యులు సమితి అధ్యక్షులు, జిల్లాకాంగ్రెస్ కమిటీ సభ్యులు తోసహా మొత్తం 2 వందల మంది ఈ శిబిరానికి హాజరయ్యారు.

మిమిక్రీ కళలో శిక్షణకు సంస్థ

విద్యామంత్రి యోచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ జూలై 15

రాష్ట్ర సంగీత నాటక అకాడమీలో సంప్రదించి, మిమిక్రీ కళాకారుల శిక్షణ సంస్థను ఏర్పాటు చేయడానికి గల అవకాశాన్ని రాష్ట్ర పభుత్వం పరిశీలించగలదని రాష్ట్ర విద్యా శాఖ సాంస్కృతిక వ్యవహారాలమంత్రి ఈ మండలి వెంకటకృష్ణారావు అన్నారు.

ఆయన మొన్న ఇక్కడ రైల్వే ఇన్స్టిట్యూట్‌లో ఆంధ్రప్రదేశ్ మిమిక్రీ కళాకారుల సంఘానికి, ఈ "కళాకారుల నెట్"కు పారితోషకం వంటివేమీ పెట్టకుండా అన్నారు.

ఈ సాంస్కృతిక పరిశీలన మిమిక్రీ కళాకారుల సంఘం, పముఖ ధ్వన్యనుకరణ కళాకారుడు విధానపరిషత్ సభ్యుడు శ్రీ వేరెళ్ళ వేణుమాధవ్‌ను ఘనంగా సన్మానించింది.

ఆహ్వాన సంఘం కన్వీనర్ శ్రీ వేరెళ్ళ లక్ష్మణరావు ఈ సందర్భంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని మిమిక్రీ కళాకారులనందరిని ఒక వేదిక మీదికి తీసుకువచ్చి ఈ కళ రంగంలో నున్నవిద్దుటెన ఒక వ్యక్తిని సన్మానించడం ఇదే మొదటిసారి అని అన్నారు

పూర్వాశ్రమలన చిత్ర పంపిణీ సంస్థ అధినేత శ్రీ టి రామరాజు సభకు అధ్యక్షత వహించారు.

మిమిక్రీ కేవలమనేది బాలాకష్టంతో కూడుకొన్న కళ అని. వేణుమాధవ్ ఈ కళలో నిష్ణాతుడు కావడమే కాకుండా దేశ విదేశాలలో దీనికి మంచి ప్రచారాన్ని తీసుకువచ్చారని ఆయన అన్నారు.

'మిమిక్రీ నెట్'లో పదమూడవ నిర్వహణ 50 మంది కళాకారులకు వీరి నటి కుమారి జయ పద మెమొంటోలనుబహూకరించారు

అతడువాత ఈ కళాకారులు శ్రీ జి. శంకర్ అధ్యక్షతన సమావేశమై తమ సంఘానికి గౌరవ అధ్యక్షుడుగా శ్రీ వేణుమాధవ్‌ను, అధ్యక్షుడుగా శ్రీ వేరెళ్ళ లక్ష్మణరావును, కార్యదర్శిగా శ్రీ జె ఎల్. ఎన్. శాస్త్రిని, కోశాధికారిగా శ్రీ బి శ్రీరామమూర్తిని ఎన్నుకొన్నారు.

ఇర్మిలను శ్రీ వె. రామచంద్రరావు కొంత ప్రేక్షకులకు, అతిథులకు స్వాగతం పలికారు

ప్రధాని కేసుపై ఆగస్టు 11న విచారణ ప్రారంభం

న్యూఢిల్లీ, జూలై 15 పి.టి.ఐ.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఎన్నికల కేసు అప్పీలు పై వచ్చే నెల 11న సుప్రీం కోర్టులో విచారణ ప్రారంభమవుతుంది

అపీల్, సంబంధమైన విషయాలపై విచారణ గురించి విన్న కోర్టులో వస్తావన వచ్చినప్పుడు ప్రధాన న్యాయమూర్తి కోర్టులో ఈ విషయం ప్రకటించారు.

ప్రధాని తరపు న్యాయవాది అమ్ప్రత్యారి శ్రీ రాజ్‌నారాయణ తరపు న్యాయవాది ఇరువురి వాదాలను నిన్న తర్వాత డివిజన్ బెంచు ఈ తేదీన విచారించనది ప్రధాని తరపున శ్రీ జె. ఎస్. కౌశల్, శ్రీ రాజ్‌నారాయణ తరపున శ్రీ శాంతిభూషణ్ హాజరయినారు శ్రీ శాంతిభూషణ్ అహమ్మదాబాద్ హైకోర్టులో కూడా రాజ్‌నారాయణ తరపున వాదించారు.

కోర్టులో ఫోటోలు తీయరాదని, ఒకవేళ ఎవరయినా తీసి ఉంటే వాటిని స్వాధీనపరచుకోవాలని ప్రధాన న్యాయమూర్తి కోర్టు అధికారులకు ఆదేశాలిచ్చారు. దినపత్రికలు, విదేశీ న్యూస్ రీల్ కెమరామన్లు దినపత్రికల ఫొటోగ్రాఫర్లను స్వల్ప కాలంపాటు నిర్బంధించారు

కోర్టు హాలులోని న్యాయవాదులు, అధికారులు పలుపలికి వస్తుండగా కొందరు ఫొటోగ్రాఫర్లు లోపలికి ప్రవేశించినట్టున్నారు కోర్టు వేరేకెసులు పరిశీలిస్తుండగా ప్రేక్షకులుగా లోపలికి వచ్చి ఫొటోలు తీసినట్టు లైటువేలగడం ప్రధాన న్యాయమూర్తి గమనించారు వెంటనే ఫోటోగ్రాఫర్లందరూ బయటికి వెళ్లాలని ఆయన ఆదేశించారు కోర్టుహాలులో ఫొటోతీసి ఉంటే దాన్ని స్వాధీనపరచుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. వరండాలోను ప్రవేశద్వారం వద్దను తిరుగాడుతున్న ఫొటో గ్రాఫర్లనందరినీ అప్పటికే పోదా చేసారు వారివద్ద ఎలాంటి ఫొటోలుకూడా లభించకపోవడంతో వారిని విడుదల చేసారు.

జమ్మూకాశ్మీర్‌కు 33 కోట్ల లోటుబడ్జెట్

శాసనసభలో ఆర్థికమంత్రి ఠాకూర్ ప్రతిపాదన

శ్రీనగర్, జూలై 15 (పి.టి.ఐ)

1975-76 సంవత్సరానికి ప్రతిపాదించిన జమ్మూకాశ్మీర్ బడ్జెట్ 33 కోట్ల 9 లక్షల కొరత ఉన్నది. ఈ బడ్జెట్‌లో కొత్త పన్నులను కేటాయించి ప్రతిపాదించలేదు కోటి రూపాయల మేరకు అదనపు వనరుల సేకరణద్వారాను మిగతా మొత్తాన్ని కేంద్ర సహాయంద్వారాను భర్తీ చేసారు.

ఆర్థికమంత్రి దేవిదాస్ ఠాకూర్ ఈ బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ కోటి రూపాయల మేరకు ఎటువంటి పన్నులను విధిస్తున్నారో పేర్కొనలేదు సామాన్యజనంపై భారం పడకుండా చేయగలమని మాత్రం ఆయన తెలుపలేదు

పరమాన సంవత్సరంలో ఆదాయం 114 కోట్ల 75 లక్షలు వ్యయం 142 కోట్ల 47 లక్షలుగా అంచనా వేశారు పెట్టుబడి కాతాలో ఆదాయం 257 కోట్ల 47 లక్షలు వ్యయం 262 కోట్ల 64 లక్షలు. రాబడాయకలోటు 33 కోట్ల 9 లక్షలు. కేంద్రం నుండి వివిధ పథకాలకుగాను 40 కోట్ల 59 లక్షలు అందగలదని అంచనా వేస్తున్నారు.

జమ్మూకాశ్మీర్ శాసనసభ సభ్యుల వాకౌట్

జమ్మూకాశ్మీర్ ఉభయ శాసనసభల సభ్యులు సెక్రెటరియట్‌లో ప్రవేశించడానికి వీలులేని ఇటీవల జారీఅయిన ఉత్తర్వులు నిరసనగా ఉభయసభల కార్యకలాపాలను కొంతసేపు నిలుపుదలచేసి నిరోధించగలిగారు.

విధానసభ సభ్యులు అరగంటసేపు సభకు హాజరుకాలేదు విధానపరిషత్ సభ్యులు ఇదివరకు ముఖ్యమంత్రి అడిగిన ప్రశ్నలకు సమాధానాలు రాకపోవడం మరియు ఇటీవల జారీ అయిన ఉత్తర్వులు నిరసనగా జరిపిన ఈ బాహాటాలవల్ల బడ్జెట్ ప్రతిపాదన ఆలస్యమైంది.

సికింద్రాబాద్ స్టేషన్‌లో 4గంటల్లో 1488 పాట్ ఫారంటికెట్లు అమ్మకం

హైదరాబాద్, జూలై 15 (పి.టి.ఐ)

రైల్వే రక్షకదళం రైల్వే పోలీసు సూపరింటెండెంటు మేజర్ ఎన్. కె విశ్వనాథ్ పర్యవేక్షణలో సికింద్రాబాదు స్టేషన్ పాట్‌ఫారంపీద ఉన్న ముప్పుమంది తిరుగుళ్లను తొలగించడానికి ఆకస్మికంగా దాడులుజరిపారు

దాడి ఫలితంగా ప్లాట్‌ఫారం టికెట్లు గాని సరిఅయిన పయాణం టికెట్లుగాని లేని 71 మంది వ్యక్తులు పట్టుబడగా వీరి నుండి 3368 రూపాయలను అధికారులు వసూలు చేశారు.

వాలుగు గంటలపాటు జరిగిన ఈ ఆకస్మిక చెకింగ్ ఫలితంగా ఆ సమయంలో సికింద్రాబాద్ లో 1488 పాట్‌ఫారం టికెట్లు అమ్ముడు పోయాయి.

విశాఖలో రేషన్ షాపులపై నిఘా

విభాగం దాడులు

ఆరుదుకాణాల లైసెన్సులు రద్దు

విశాఖపట్టణం, జూలై 15 (పి.టి.ఐ)

విశాఖపట్టణంలో గత పదిహేను రోజులుగా నిఘా ఏర్పాటుచేసారు వివిధ దుకాణాలపై జరిపిన దాడుల్లో ముప్పైవేల రూపాయలు జరిమానా వసూలు చేసినట్లు అధికారులు తెలియజేశారు

నిత్యావసరవస్తువుల అక్రమ నిల్వలు, అధిక ధరలకు అమ్మడం వంటి నేరాలకు పాల్పడుతున్నారని పై ఆదాయంపన్ను శాఖ తగు చర్యలు తీసుకొంటున్న సందర్భంగా ఇన్‌కంటాక్స్ అధికారులు ఇన్‌స్పెక్టరు ఆదాయపన్ను వెల్లడించవలసిన వ్యక్తులను కలుసుకొని తమ ఆస్తులకు సర్వేలు చేయవలసి ఉన్నదని ఈ కార్యక్రమం నాలుగు దుకాణాలపై దాడులు జరిపి నట్లు పౌర సరఫరా అధికారులు తెలియచేశారు

రెండునెలలుగా జరుపుతున్న దాడుల్లో అధికారులకు నాలుగేళ్ల క్రితం రేవన్ కార్డులు స్వాధీనమయ్యాయి

వర్ధమాన దేశాలపై అమెరికా ఆరోపణ

సమితికి ఆర్థిక సహాయం ఆపివేస్తామని విదేశాంగమంత్రి కిసింజర్ బెదరింపు

న్యూయార్క్ జూలై 15 (పి.టి.ఐ)

ఉత్పత్తిరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో వర్ధమాన దేశాలు 'ఎనిపక్ష ఎత్తుడలకు పూనుకునే పక్షంలో ఈ ప్రపంచ సంస్థకు తాము చెల్లించే ఆర్థిక సహాయాన్ని ఉపసంహరించుకుంటామని అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింజర్ హెచ్చరించారు.

డాక్టర్ కిసింజర్ నిన్న మిలిటాకేయూని వర్తితి ప్రపంచ వ్యవహారాల సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటైన సభలో ప్రసంగిస్తూ పెదరంగా బెదరించారు డాక్టర్ కిసింజర్ ముందే రాసితెచ్చుకొన్న ప్రసంగపాఠంలో ఎవరిని ఉదటించి ఈ మాటలు అన్నదనేదుగా తెలుసుకోలేకపోయారా జనరల్ అసెంబ్లీ పర్యవేక్షణలో సమావేశాలలో అసెంబ్లీనుండి ఇతరులను బహిష్కరిస్తూ ఎంప్ దేశాలతోసహా వర్ధమాన దేశాలు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించడం సంభవమనే అభిప్రాయంతో అధ్యాపదేశంగా ఈ హెచ్చరిక చేశారని ఆయన కార్యదర్శులద్వారా తెలిసింది వర్ధమాన దేశాలు లోగడ ఒకసారి ఒక తీర్మానాన్ని ప్రతిపాదించి ఆమోదింపజేసుకొని దేశాల ఆర్థికాన్ని జనరల్ అసెంబ్లీనుండి బహిష్కరించవలయగలిగారు

వర్ధమానదేశాల మాటకువ్యతిరేకంగా వోటు చేసి సమితిని పెడమార్గం పట్టించి ఏకపక్షంగా తమ లక్ష్యాలను సాధించ జూసున్నాయని ఈ సంఘటనలు చెబుతున్నాయి యదాతథ దారిదీసి సమితి నిలకడతప్పకుండా దిద్దుతేసి పమాదం జరగనీయకూడదని కిసింజర్ నిన్న తన ప్రసంగంలో అరోపించారు.

ఒక దేశాన్ని సస్పెండ్ చేయడానికి గాని, బహిష్కరించడానికి గాని భద్రతా మండలిలో మాత్రమే అధికారం కలదనీ ఈ అధికారాలను తోసిపుచ్చి సంఘటితం ద్వారా లక్ష్యాలను సాధించడం సమితి పడాశికకు విరుద్ధమైన చర్య కాగలదని ఆయన హెచ్చరించారు.

బసిరెడ్డి ప్రకటన

15 శాతం పెరిగిందాయి

అయన అన్నారు

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి నిమిత్తం రాష్ట్రస్థాయిలోనూ జిల్లాస్థాయిలోనూ ప్రత్యేక కమిటీలను ఏర్పాటుచేశామని ఈ కమిటీలు పారిశ్రామిక పారిశ్రామికులకు అన్ని విధాలా సహకరించాలని ఆయన దేశించారు.

ప్రధాని శ్రీమతి గాంధీ ప్రతిపాదించిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం గురించి శ్రీ బసిరెడ్డి ప్రస్తావిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టం కావాలంటే క్రమశిక్షణ నిర్వీర్యమైన కృషి అవసరమని యివకులు ప్రజలు ఈ రోజు సూత్రాలు పాటించిన నాడు దేశం ఎంతో పురోగమించగలదని అయన అన్నారు

పారిశ్రామికులు తమ కర్మాగారాలలోని సంపూర్ణ ఉత్పాదనశక్తిని వినియోగించాలని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉత్పత్తిని సాధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సరకు అధ నిల్వలపేరిట రాష్ట్రాలకు పరిశ్రమల అభివృద్ధి కార్యాలేవన్ అధ్యక్షుడు శ్రీ కె సుబ్బారావు మాట్లాడుతూ ఇటీవల పారిశ్రామిక గిలను సాధించడంలో రాష్ట్రం ముందంజవేసిందనీ, మిగిలిన రాష్ట్రాలు మన రాష్ట్రాన్ని అనుసరించాయని ప్రాంతీయ అసమానతలు తొలగింపునకు పభుత్వం కృషిచేసినదాడు రాష్ట్రం సర్వతోముఖంగా అభివృద్ధి చెందగలదనీ అన్నారు

లఘుపరిశ్రమల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి యస్ కాత్రి మాట్లాడుతూ పరిశ్రమలు స్థాపించడానికి పోత్సాహం ఇచ్చిన పభుత్వం కార్పొరేషన్ పరిశ్రమల అభివృద్ధికి పూర్తిగా వార్యత స్వీకరిస్తుందని యువపారిశ్రామికులు భావించరాదని అభివృద్ధి సాధనకు కావలసిన చొరవ, కృషి పారిశ్రామికులనివద నుండి రావాలనీ అన్నారు

పరిశ్రమలశాఖ డైరెక్టర్ శ్రీ కృష్ణన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని చిన్న పరిశ్రమలకు భారీపరిశ్రమల తరహా పనిముట్లిచ్చడానికి ప్రాధాన్యం లేదాయని, ఈ మేరకు భారతప్రభుత్వం తమకు అవసరమైన విదేశాగారాలను లభ్యమయ్యేటట్లు చేసేందుకు స్థానిక చిన్నపరిశ్రమలకు అర్హత ఇవ్వగలదని చెప్పారు.

తొలితపారిశ్రామిక గిలు సంఘం అధ్యక్షుడు శ్రీ రావు స్వాగతం చెప్పారు.

పథాన కార్యదర్శి శ్రీ నటరాజన్ తమ నివేదికను సమర్పించారు.

శ్రీయుతులు వై వి. సుబ్బారావు, మహ్మదీఖాన్ తదితరులు పసంగించారు.

కార్యదర్శి శ్రీ సుబ్బారావు వందన సమర్పణ చేశారు

31న బి.హెచ్.ఇ.ఎల్ సిబ్బంది సంఘం ఎన్నికల నిర్వహణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 18

భారత హెవీ ఎలక్ట్రికల్స్ సిబ్బంది సంఘం ఎన్నికలు ఈ నెల 31న రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరుగుతాయని రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ కె అంజయ్య నేడు ప్రకటించారు.

ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి శ్రీ జి. వెంకటస్వామి పార్లమెంటు సభ్యుడు ఎమ్. ఎస్ హాషిమ్ సమక్షంలోనే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని అయన తెలిపారు.

సంస్థాపక సంఘం సిబ్బంది సమస్యలలో ఆందోళనపడుతూ నిరాహారదీక్ష బూనిన ఉద్యోగ మంత్రి హామీ నేడు నిరాహార దీక్ష విరమించారు

ఖమ్మం జిల్లాలో లారి ప్రమాదం: ముగ్గురి మృతి

హైదరాబాద్ జూలై 15

ఖమ్మం జిల్లాలో జగన్నాథపురం తేగడ రోడ్డు పై కంట్రోలు తప్పి విశ్రాంతి లారీ ప్రమాదానికి గురైంది ముగ్గురు కార్మికులు చనిపోయారు. మరో ఇద్దరు గాయపడినారు ఈ ప్రమాదం గత అర్ధరాత్రి వేళన జరిగింది

తిరుమలపై ఉద్యాన వనాల ఏర్పాటుకు సూచన

తిరుపతి జూలై 15 (పి.టి.ఐ)

శ్రీ వేంకటేశ్వర స్వామికి నిలయమైన తిరుపతిని ఆధ్యాత్మికపరంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో బ్రహ్మోత్సవ సభలకు తరలివచ్చిన భక్తులకు ఆధ్యాత్మిక సుఖశాంతులు కలిగించి దాన్ని పరిశుద్ధంగా ఉంచాలని సూచించినది తిరుమలకొండలను అభివృద్ధి చేయడానికి పెద్ద ఎత్తున ఉద్యానవనాలు ఏర్పాటు చేయాలని మరోప్రతిపాదన సూచించినది. అంతేకాక చెట్లను నరికివేసేవారిపై కఠిన చర్యలు గైకొనాలనికూడా అది సూచించినది. ఈ సూచనలలో వేటినీ అమలుచేయకపోగా అడవులు నరికివేసి పోడుభూములు ఏర్పరచుకుంటున్నారని ఆరోపించినది

బ్రహ్మోత్సవ పథకాన్ని అమలు జరిపే సమయంలో ఈ బృందాలు చేసిన సూచనలను తప్పకుండా పరిశీలిస్తానని మునిసిపల్ పాలనాశాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు మీడియా ప్రతినిధులకు తెలిపారు.

బ్రహ్మోత్సవ పథకాన్ని అమలుకు పత్యేక విభాగాన్ని ఏర్పాటుచేస్తున్నట్టు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ రాజగోపాలాచారి చెప్పారు

నల్లగొండ జిల్లాలో బస్సు ప్రమాదం: ఐదుగురి మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 15

నల్లగొండ జిల్లాలోని యలమందమండ, కిలిపట్టి గ్రామాల మధ్య గత 11వ తేదీన జరిగిన బస్సు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందినట్టు 14మంది గాయపడ్డట్టు ఇక్కడికి అలస్యంగా అందినఅధికారిక సమాచారంవల్ల తెలుస్తున్నది. చనిపోయిన వారిలో ఇద్దరు స్త్రీలు మరో ఇద్దరు పిలలు ఉన్నారు

గాయపడినవారిలో ఇద్దరిపరిస్థితి ప్రమాదకరంగా ఉన్నందువల్ల వారిని ఇక్కడి ఉస్మానియా ఆస్పత్రిలో చేర్పించారు మిగిలినవారిని దేవరకొండ పభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు.

సమయ మటానికి రెండువందల అడుగుల ఎత్తునకొండల మధ్యగల మార్గం నుండి బస్సు పైకి తున్నపుడు పమాదం జరిగినది. కొండపైకి ఎక్కుతున్నపుడు బస్సు ఇంజన్ చెడిపోయి వెనుకకు వస్తూండం ప్రారంభమయింది. బ్రకులు వేదామంటే అవికూడా పడిపోయాయి. పక్కనే ఉన్న గోతిలో పడిపోకుండా కాపాడడానికి తాగిన మైకంలో ఉన్న డ్రైవర్ బస్సును తుడిచి ప్రయత్నించాడు. దీంతో అరు అడుగుల ఎత్తు కొండ అంచుపైకి వెళ్లిన బస్సు ఎడమ పక్కన బోల్తాపడినది. బస్సులో ఉన్న ధాన్యపు బస్తాలు పైన పడడంతో ఐదుగురు వ్యక్తులు అటి క్రింద నలిగి చనిపోయారు. ఈ సంఘటన జరిగిన వెంటనే బస్సు డ్రైవర్ తప్పి చుకొని పారిపోయాడు ఆ తర్వాత పోలీసులు అయనను పట్టుకొని జ్యుడీషియల్ కస్టడీకి పంపించారు,

తనఖీకై వచ్చేఆదాయం పన్ను అధికారులకు గుర్తింపు కార్డులు

హైదరాబాద్, జూలై 15

ఆదాయంపన్ను ఎగవేత, ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నవారిపై ఆదాయంపన్ను శాఖ తగుచర్యలు తీసుకొంటున్న సందర్భంగా ఇన్‌కంటాక్స్ అధికారులు ఇన్‌స్పెక్టరు ఆదాయపన్ను వెల్లడించవలసిన వ్యక్తులను కలుసుకొని తనఖీలు సర్వేలు చేయవలసి ఉన్నదని ఈ కార్యక్రమ నిర్వహణకై వచ్చిన అధికారులు ఇన్‌స్పెక్టర్ల వద్ద గుర్తింపు కార్డులు ఉంటాయని ఇన్‌కంటాక్సు అధికారుల పేరుచెప్పుకొని కొందరు ఈ పనిలో ప్రజలను మోసానికి గురిచేసే అవకాశం ఉన్నందున ప్రజలు తమవద్దకు వచ్చిన అధ

సి.పి.డబ్ల్యు.డి. హైదరాబాదు

బాలానగర్ డివిజన్ పరిధిలో పని అయిన i ii పనులకు బార్చెడ్ పైన పని చేసి ఏర్పాటు చేయబడిన ఇంజనీరు. హైదరాబాదు సెంట్రల్ డివిజన్ నెం. 1, సి.పి.డబ్ల్యు.డి, సుజాన్ బజార్. హైదరాబాదు-500004 వారికి సీల్డు కవరు కింద పోస్టు చేయండి. 26-7-1975 తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఆహ్వానింపబడుతున్నది. అంచనా విలువ; రు. 1,84,975/- ధరావతు పైకం రు. 4624/- నిబంధనలు మరియు టెండరు ఫారాలను 28.7.75 తేదీ వరకు రు. 10/-లు చొప్పున చెల్లించి పొందవచ్చును.

dawp 635 (278) 75

ఫారం నెం: 3765

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ చట్టం 1956 ప్రకారం స్థాపింపబడినది)

హైదరాబాద్ డివిజనల్ కార్యాలయం

శ్రీ ఎస్. వెంకటేశ్ హెడ్ కాషియర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఖానాపూర్ (ఆం.ప్ర.) గారి జీవితపై మాదే ఇన్సూరెన్స్ పాలసీ నెం. 1877800 యూనిట్ పరిధులలో ఎస్-12642894 ఎస్-12782038 మరియు ఎస్.3789647 లోపు నంబరు మీకు తెలియచేస్తే ఈ తేదీ నుండి ఒక నెలలోగా అప్పీలు లేదా మీకు తెలపనిచో దూస్లకేట్ పాలసీ ఇవ్వబడును.

ప్రదేశం: హైదరాబాదు సం/
తేది: 16-7-75 డివిజనల్ మేనేజర్

(R 6689)

కంట్రోల్ పానెల్స్‌కు

దయచేసి సంప్రదించండి

IAEC HYDERABAD

S.S.C. Sept. '75

Candidates who have, most unfortunately, failed in the S.S.C. exam. held in March, 1975 may join our Special Coaching classes and take their exam. in Sept. 1975.

The entire course will be revised with notes on all important topics within three months. Fees Rs. 100/- only for full course. Separate classes for girls.

S.S.C. March '76

Under the newly introduced scheme of 'Non-Formal Education' candidates can appear privately at the S.S.C. exam. in March, 1976 provided they have passed their 7th class exam. in March. 1975 or earlier and reach the age of 15 by March, 1976. Classes, separately for boys, girls and employees have since commenced. S.S.C. is the best alternative to OSMANIA MATRIC.

People's Tutorial College

Gunfoundry Road, Hyderabad
(Ph: No. 34936)

జ్యోతిషం,మంత్రశాస్త్రం

ఆధ్యాత్మ రోగములు సరిచేయబడును మీ భవిష్యత్తు జ్యోతిషం ద్వారా సరిగా చెప్పబడును. వ్యాధులు ఇక మీకు తొలగిపోవుటకు ప్రేమ వివాహములకు మీ తత్వానికి ఉద్యోగ ప్రమోషన్ పిల్లలు మొదలగువారికి సరైన సలహా పొందండి స్త్రీలకు స్వాత్యేక వసతులు వేళలు ఈ 8.00 నుండి 12.00 సా. 4.00 నుండి 8.00 గం॥ వరకు సంప్రదించండి అదివారాలు కూడా తెరచివుంచబడును.

ఆర్. శ్రీ కివాలా
నాంపల్లి రిజర్వేషన్ దగ్గర హైదరాబాద్
ఫోన్ 58497

(Khan & Sons)

ప్రకటన

నాకు లేయిటు శ్రీ వి. పాండురంగారావు తండ్రిపేరు: సత్యనారాయణ. గారు హైదరాబాదు సుల్తాన్ బజార్‌లోగల నెం. 22-1-278 నుండి 276 వరకుగల ఇంటికి సంబంధించి అమ్మకం ఎగ్రిమెంట్‌లో ప్రవేశపెట్టి ఇంటి యజమాని శ్రీ ఆర్. శ్రీనివాసరావు, తండ్రి పేరు ఇగ్గయ్యకు ధరావతు పైకం కూడా చెల్లించినవారు పి. లాలాదేవీకు సంబంధించి ఎవ్వరికైనా ఆక్షేపణలున్నట్లయితే అట్టి వారు ఒక వారంలోగా సంబంధించిన దస్తావేజుల డాక్యుమెంట్లతో నాకు లేదా నన్నుగాని కలుసుకొనవలెను లేనిచో లాలాదేవీలు పూర్తి చేయబడును.

బి. పాపయ్య పార్వా
అడ్వొకేట్
ఇంటి నెం. 3-1-317/1
కాచిగూడ హైదరాబాదు ఆం.ప్ర.

(R 6690)

నిజమైన ఉల్లాసం, రుచి కావలసినవారికి నచ్చే మంచి ఖరీదైన పానీయములు

లంబాడిఅండ్‌స్పిరిట్స్ బ్రాండ్

బ్రాండీ, విస్కీ, జిన్ అండ్ రమ్

తయారు చేయువారు: కమల్ వైన్స్
సరూర్‌నగర్, హైదరాబాద్.

సోల్ డిస్ట్రిబ్యూటర్స్: శ్రీదేవి వైన్స్
బాలానగర్, హైదరాబాద్ ఫోన్: 77198.

తల నొప్పా?

డాక్టర్లు సిఫారసు చేసే బాధానివారక పదార్థాలను అనాసిన్ అధికంగా కలిగియున్నది. అందుకే అనాసిన్ సత్వరం నివారిస్తుంది.

ఎ.ఎస్., బాబ్, అంపిరిగు ఆ పదార్థ బకిలీ అయింది: చెప్పకున్నారు: 'ఫ్రాన్స్, మన్నాలో సంతోషిని చేస్తేబట్టుటకి కలుబడ్డలయే తలనొప్పి! అనాసిన్ తీసుకొన్న మరి...ఎంతో నివారణ!'

ఇదియ మైనదు— అనాసిన్ ప్రపంచమంతటా ఎక్కువ మంది డాక్టర్లు సిఫారసు చేసే బాధా నివారక పదార్థాలను ఎక్కువగా కలిగియున్నది. అనాసిన్ బాధల నుండి సత్వర నివారణ కలిగిస్తుంది.

నిశ్చయపరియ మైనదు— అనాసిన్ విశ్వసనీయమైన, డాక్టరు జెర్రీ మండుల పరిశోధన మీద ఆధారపడ్డది శ్రీ రాజన్ పరి లక్ష్మణాది ప్రజలు అనాసిన్‌ను వాడుతారు.

నొప్పులు, జలుబులు ఫ్లూవలన నొప్పులు తలనొప్పి, పళ్లనొప్పి, కండరాల నొప్పి మరియు పంటి నొప్పికి బాగా పనిచేస్తుంది.

భద్రమైన మరియు విశ్వసనీయమైన
అనాసిన్

ఖరీదుగలదేగాని ఎక్కువగా పనిచేయునదియు మైన నొప్పినివారిణి

Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

A1-2173

మడుగులపల్లి సమష్టి వ్యవసాయ క్షేత్రానికి ప్రారంభోత్సవం

నల్గొండ, జూలై 15 (యు.ఎన్.ఐ.)

మిర్యాలగూడెం సమితిలోని మడుగుపల్లిలో సహకార వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ పి. పి. విలియమ్ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

మడుగులపల్లి, తోపుచెర్ల, కుప్పిలి, ఇడుగుల గ్రామాలకు చెందిన 198 హరిజన కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే దానికి 284 ఎకరాల విస్తీర్ణంలో ఈ సహకార వ్యవసాయ క్షేత్రాన్ని ఏర్పాటు చేశారు.

ఈ వ్యవసాయ క్షేత్రం సేద్యపు అనర్హతాంతు. నివాస స్థలాలకు రెండు లక్షల అరవై వేల రూపాయల పెట్టుబడిని సమకూర్చడం జరిగింది.

జిల్లా కలెక్టర్ శ్రీ విలియమ్ ఈ సందర్భంలో మాట్లాడుతూ ఈ క్షేత్రంలో కొత్తగా పని జరిగేనన్ బావులు, తవ్వడంతో పాటు, వసతులు ఉన్న తొమ్మిది పాక బావులను మరమ్మతు చేస్తారని చెప్పారు. ఈ బావుల త్రవ్వకాన్ని దేవల కూలీల రూపేణా పనిచేసే ప్రతివారికి కూలీ పొందాలని ఈ క్షేత్ర సభ్యులకు సూచించారు.

స్వంత జీవనోపాధిని మెరుగుపరుచుకోవడానికి ఈ క్షేత్ర సభ్యులకొరకు రెండు గేదెలు వచ్చిన పంపిణీ చేయనున్నట్టు కలెక్టర్ చెప్పారు.

ఈ క్షేత్రంలో వ్యవసాయాన్ని పర్యవేక్షించి క్షేత్రాలను ఏర్పాటు చేస్తుందని, ఇందుకు వనరులను సమకూర్చి పరిశోధన క్షేత్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

ఈ క్షేత్రంలోని మొత్తం పొలంలో పర్యావరణతోపాటే మొదటి పంటను పండించాలని ఆయన సూచించారు. సభ్యులకు వ్యవసాయ పనులలో శిక్షణ ఇవ్వడానికి గిరిజన జాతి సాధనకై పారిశ్రామిక సహకారాన్ని అందించడానికి వ్యవసాయశాఖ పథకాలని నియమించడానికి కలెక్టర్ తెలియజేశారు.

ఈ సభలో కలెక్టర్ క్షేత్ర సభ్యులకు పది ఎకరాలు నలుగు ఆయిల్ ఇంజన్లను పంపిణీ చేశారు.

విధానసభ సభ్యులు శ్రీ ఎం. ఎస్. కమలమ్మ సభకు అధ్యక్షతతో పాలించారు. తమ అభ్యున్నతికై కల్పించిన అవకాశాలను హరిజనులు సద్వినియోగపరచుకోవాలని ఆమె అన్నారు.

సహకార వ్యవసాయ క్షేత్ర సభ్యుడు శ్రీ ఇనాల రామయ్య తొలుత కలెక్టర్‌కు స్వాగతం చెప్పారు.

గ్రామ సర్పంచ్ శ్రీ వర్రారెడ్డి వందన సమర్పణ చేశారు.

గాదిరాజుజగన్నాథరాజు మృతిపట్ల ఎ.పి.సి.సి. అధ్యక్షుని సంతాపం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 14

పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు శ్రీ గాదిరాజు జగన్నాథరాజు ఆకస్మిక మరణం పట్ల రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వీర మాచనేని వెంకటనారాయణ నేడొక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు.

మృతుని కుటుంబ సభ్యులకు ఆయన తన పామరతాపాన్ని తెలియజేశారు.

తడ్కపల్లి వ్యవసాయ క్షేత్రం విత్తనాల సోర్టింగ్ ప్రారంభోత్సవం

సంగారెడ్డి, జూలై 15

సిద్దిపేట సమితిలోని తడ్కపల్లి, ఇమ్మడిపల్లి గ్రామాలకు చెందిన ఇందిరా గాంధీ సహకార వ్యవసాయ క్షేత్రం విత్తనాల బ్రోకర్లకు ఉపయోగపడేటానికి రాష్ట్ర సహకార సంస్థల రిజిస్ట్రార్ శ్రీ టి. ఎస్. రెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

సిద్దిపేట సమితి అధ్యక్షుడు శ్రీ ఎమ్. వెంకట గోపాల్‌రెడ్డి తొలుత స్వాగతం చెప్పుతూ ఈ సహకార వ్యవసాయ క్షేత్రానికి చెందిన 400 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం సక్రమంగా అందించడానికి బాలిసాన్ అండర్ ఇంజనును సమకూర్చాలని, అదనపు నిధుల మంజూరు చేయాలని సహకారశాఖ రిజిస్ట్రార్‌ను కోరారు.

ఈ సహకార వ్యవసాయ క్షేత్రానికి రోడు వేయవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

ఈ సంస్థ సభ్యులకు కాలనీ నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని కూడా ఆయన కోరారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ నర్సింహారెడ్డి మాట్లాడుతూ, పంచాయతీ సమితి అధ్యక్షుడు కోరినదానన్నింటినీ సహకారశాఖ పరిధిలో అనుకూలనిర్ణయం గైకొనాలని అన్నారు.

టి. డి. వి. శ్రీ ఎం. డి. జావేద్ హుసేన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఈ సంస్థ 250 ఎకరాల విస్తీర్ణాన్ని సాగుచేస్తున్నదనీ, త్వరలో మిగిలిన భూమినికూడా సాగులోకి తీసుకువస్తారని చెప్పారు. ఇప్పటివరకు ఈ క్షేత్రంలో పండుతున్న రేగనన్ బావులు సత్వర్వి-లాగానే ఏరిలో మూడింటికి ఆయిల్ ఇంజన్లను సమకూర్చారు. అయన తెలియజేశారు. వ్యవసాయ పనులకు అవసరమయ్యే ఉపకరణాలన్నీ అందుబాటులో ఉన్నాయని టి. డి. ఓ. చెప్పారు.

సహకారశాఖ రిజిస్ట్రార్ శ్రీ టి. ఎస్. రెడ్డి, ఈ సహకార వ్యవసాయ క్షేత్రం అభివృద్ధిలో గణనీయ అభివృద్ధిని సాధిస్తున్నందుకు హర్షం వ్యక్తంచేస్తూ, ఇందుకు తగిన శ్రద్ధ తీసుకుంటున్న సమితి అధ్యక్షుడు శ్రీ ఎమ్. వెంకట గోపాల్‌రెడ్డి, టి. డి. వి. శ్రీ జావేద్ హుసేన్‌ను అభినందించారు. ఈ వ్యవసాయ క్షేత్రం పురోభివృద్ధికి తగిన శ్రద్ధ తీసుకొంటున్న జిల్లా కలెక్టర్ శ్రీ ఎమ్. డి. మహమూద్ అలీని అయన ప్రశంసించారు.

ఈ వ్యవసాయ క్షేత్రాన్ని సమగ్రంగా అభివృద్ధి పరచడానికి ప్రస్తుతం మంజూరు చేసిన రెండు లక్షల రూపాయలు సరిపోవని అయన అభిప్రాయపడారు. ఈ క్షేత్ర సంస్థ అభివృద్ధికి సహకారశాఖ అన్ని విధాల సరైన సౌకర్యాలను కల్పించగలదని శ్రీ ఎస్. రెడ్డి హామీ ఇచ్చారు.

ఈ వ్యవసాయక్షేత్ర సంస్థ కార్యకలాపాల నిర్వహణకు ఒక కార్యదర్శిని నియమించనున్నట్టు అయన తెలియజేశారు.

వ్యవసాయక్షేత్ర సంస్థ అధ్యక్షుడు శ్రీ యాదగిరి వందన సమర్పణ చేశారు.

రైస్ మిల్లులకు ఆగస్టు ఆఖరు వరకు పదిశాతం విద్యుత్ కోత

హైదరాబాద్, జూలై 16
యు.ఎన్.ఐ.

రాష్ట్రంలోని రైసు మిల్లులు సిండి మిల్లులకు సరఫరా విద్యుచ్ఛక్తి కోతను పదిశాతానికి పెంచి, ఆగస్టు ఆఖరు వరకు ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ బోర్డు నిర్ణయించింది. పదిశాతం కోత ఆగస్టు నెలాఖరు వరకు అమలులో ఉంటుంది. ఇదివరకు 20 శాతం కోత అమలులో ఉండేది.

భారత ఆహార కార్పొరేషన్‌కి చెందిన వరి ధాన్యం గరుకులోగా రైసు మిల్లులు సరఫరా చేయడానికి, విద్యుచ్ఛక్తి కోతను ఒక వ్యతిరేక నిర్ణయంతో తిరిగివేసింది.

రైస్ మిల్లులకు ఇచ్చిన సౌకర్యం మామిడి మిల్లులు, తైవ్రింగ్ మిల్లులు, పప్పుల మిల్లులకు కూడా ఇచ్చారు.

ఎల్.ఐ.సి. భవనం అగ్నిప్రమాదంపై విచారణకు ఉద్యోగుల విజ్ఞప్తి

(యు.ఎన్.ఐ.)

హుమాయున్‌లో తొలి వీరా సంస్థ నిర్మించిన అగ్నిప్రమాద కారణాలు తెలుసుకోవడానికి సమగ్ర విచారణ జరపాలని అఖిలభారత ఎల్.ఐ.సి. ఉద్యోగుల సంఘం కోరింది.

ఆదివారం మధ్యాహ్నం బాలాత్రిపుర అయిదు అంతస్తుల భవనానికి తగలబడ్డ సంఘటనపై సంఘం కార్యదర్శి ఒక ప్రకటనలో అన్నారు.

గొప్ప సుఖవాంఛలు.

స్త్రీలకు పురుషులకు ... అయిన ... పెండ్లి కాని ... (SEXOLOGIST) ... సంప్రదించండి. దాంపత్య జీవితం సుఖమయం చేసుకొనండి.

సమయము: ఉ॥ 9 నుండి సా॥ 12.30 వరకు మరియు సా॥ 5.00 నుండి రాత్రి 8.30 వరకు.

రాయల్ డిస్పెన్సరీ

